E-KABURU
# ఈ-కబురు
E-PAPER
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
(తేదీ) 27 -05-2025 (వారం) మంగళవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



తెలుగు రాష్ట్రాలను తాకిన నైరుతి రుతుపవనాలు » 2లో


తిరిగి 25,000 మార్కు దాటిన నిఫ్టీ » 4లో



క్వాలిఫయర్1లో పంజాబ్.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబయి » 6లో



బుక్ చదువుతూ బేబీ బంప్‌తో దర్శనమిచ్చిన మెగా కోడలు.. » 5లో




గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఆర్బీఐ బ్యాడ్ న్యూస్.. » 4లో



# హైదరాబాద్‌కు రేవంత్..ఢిల్లీలోనే మహేశ్‌గౌడ్

## కేబినెట్ విస్తరణ మరోసారి వాయిదా

- కేసీ, మహేశ్‌గౌడ్‌తోనే రాహుల్ చర్చలు
- రాహుల్‌తో భేటీ.. మంత్రి వర్గ విస్తరణపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- సామాజికవర్గాలు,జిల్లాల వారీగా ఆశావహుల ఎంపికపై భిన్నాభిప్రాయాలు
- ఏఐసీసీ ఆలోచనలకు, పీసీసీ ప్రతిపాదనలకు, సీఎం ఉద్దేశాలకు మధ్య వైరుధ్యం!
- ఒకరిద్దరి విషయంలో రేవంత్, ఏఐసీసీ పెద్దల పట్టుదల
- బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలంటున్న మహేశ్‌గౌడ్
- ఢిల్లీలోనే ఉన్నా సమావేశానికి దూరంగా ముఖ్యమంత్రి
- రాహుల్‌తో చర్చల సారాంశాన్ని సీఎంకు వివరించిన పీసీసీ చీఫ్
- 30న మరోసారి మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కూర్పుపై సమావేశం



"త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఈ అంశంపై రాహుల్‌తో కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా చర్చించారన్నారు. కేబినెట్ విస్తరణపై మా అభిప్రాయాలు ఇప్పటికే చెప్పాం. రేపో, మాపో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన కూడా ఉంటుందని ఆయన తెలిపారు. పీసీసీ కార్యవర్గ ఏర్పాటు, జై భీమ్ జై సంవిధాన తదితర అంశాలపై చర్చించానని మహేష్ గౌడ్ తెలిపారు."



*ఈ కబురు:ఢిల్లీ: తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీ ఉండగా.. ఐదుగురిని భర్తీ చేస్తారని సమాచారం. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా.. బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఎస్సీ కోటాలో వివేక్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎస్టీ కోటాలో రామచంద్రనాయక్, బాలు నాయక్ పేర్లు పరిశీలనలో ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు.*

త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఈ అంశంపై రాహుల్‌తో కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా చర్చించారన్నారు. కేబినెట్ విస్తరణపై మా అభిప్రాయాలు ఇప్పటికే చెప్పాం. రేపో, మాపో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన కూడా ఉంటుందని ఆయన తెలిపారు. పీసీసీ కార్యవర్గ ఏర్పాటు, జై భీమ్ జై సంవిధాన తదితర అంశాలపై చర్చించానని మహేష్ గౌడ్ తెలిపారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కేసీ వేణుగోపాల్, మహేష్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. మర్యాద పూర్వకంగా కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీని కలిసానని.. తెలంగాణ రాష్ట్ర అంశాలను రాహుల్ గాంధీకి వివరించానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వీలైనంత త్వరగా క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేయాలని రాహుల్ గాంధీని కోరా.. త్వరగా చేస్తామని చెప్పారు. ఇవాళ, రేపటిలోగా పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే ఒకటి రెండు, సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి తెలిపాం. తెలంగాణ క్యాబినెట్‌లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని అధిష్టానాన్ని కోరాం'' అని మహేష్ గౌడ్ వెల్లడించారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన చర్చలు మళ్లీ అసంపూర్తిగానే ముగిశాయి. ఆశావహుల తుది జాబితాపై ఏకాభిప్రాయం కుదరలేదని తెలిసింది. సామాజిక సమీకరణాల మేరకు తుది జాబితాను ఖరారు చేయడంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనిపై మరోసారి భేటీ కావాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ భావించినట్లు సమాచారం. దీంతో కేబినెట్ విస్తరణపై ఏదో ఒకటి తేల్చుకుని హైదరాబాద్ తిరిగి వెళ్లాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీలోనే వేచి ఉన్నప్పటికీ ఫలితం దక్కలేదు. చివరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీతో కూడా భేటీ కాకుండానే ఆయన తిరుగు పయనమయ్యారు. కాగా ఈ నెల 30న ఢిల్లీలో మరోసారి తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో అధిష్టానం సమావేశం కానుంది. శుక్రవారం మళ్లీ ఢిల్లీకి రావాలని సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అధిష్టానం సూచించింది.

తరువాయి 2లో

# అనవసరంగా చంపేస్తున్నారు.. పుతిన్‌ది పిచ్చి ప్రవర్తన ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు



రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నాడని ఘాటు విమర్శలు చేశారు.

ఈ కబురు,వాషింగ్టన్: కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. రష్యా అధ్యక్షుడు పుతిన్ పై విరుచుకుపడ్డారు. ఆయన పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునే ఏ ప్రయత్నమైనా.. రష్యా పతనానికి దారితీస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ చేశారు.

"పుతిన్‌తో నాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ కొన్ని సార్లు ఆయనకు ఏం అవుతుందో అర్థం కావట్లేదు. పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. అవసరం లేకపోయినా చాలా మందిని చంపేస్తున్నారు. ఇక్కడ నేను కేవలం సైనికుల గురించే మాట్లాడట్లేదు. కారణం లేకపోయినా ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన ఉక్రెయిన్ లో కొంత భూభాగాన్ని కాదు.. ఆ దేశం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఆయన దృష్టిలో అది సరైనదే కావొచ్చు.. కానీ, అది రష్యాపతనానికే దారితీస్తుంది" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2లో

# భారీ వర్షాలకు ముంబయి అతలాకుతలం



**107 ఏళ్ల నాటి వర్షపాత రికార్డు బద్దలు..! మునిగిన ముంబై.. అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్‌ను ముంచెత్తిన వరద నీరు..**

ఈ కబురు:ముంబయిలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి కురుస్తోన్న కుండపోత వానలకు ఆర్థిక రాజధాని నగరంలో జనజీవనం స్తంభించింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. 107 ఏళ్ల నాటి వర్షపాత రికార్డును బ్రేక్ చేసేలా కురిసిన ఈ వర్షం ప్రభావానికి మెట్రో సర్వీసులు, రైళ్లు, విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. ముంబయితో పాటు పొరుగున ఉన్న థానే, రాయ్‌గఢ్‌లకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముంబయిలోని లోతట్టు ప్రాంతాలైన కుర్లా, సియాన్, దాదర్, పరేల్ వంటి ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదనీరు రోడ్లపైనుంచి పెద్ద ఎత్తున పొంగి ప్రవహిస్తోంది.

తరువాయి 2లో

# పాకిస్థాన్.. టెర్రరిజాన్ని టూరిజంగా భావిస్తోంది: ప్రధాని మోదీ



**పాకిస్థాన్ టెర్రరిజాన్ని ఓ టూరిజంగా భావిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.**

ఈ కబురు,భుజ్: పాకిస్థాన్ టెర్రరిజాన్ని ఓ టూరిజంగా భావిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటించిన ఆయన.. భుజ్‌లో ఏర్పాటు చేసిన సభలో పాకిస్థాన్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉగ్రవాదం అనేది పాకిస్థాన్‌కు జీవనాధారమన్నారు. పాక్ ప్రభుత్వం, సైన్యం తమ సొంత ప్రయోజనాల కోసం ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న విషయాన్ని అక్కడి ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. తమ జీవితాలను నాశనం చేస్తున్న ఈ ఉగ్రవాదం ముప్పును అంతం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పాక్ ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకోకపోతే.. భారత సైన్యం ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రోటీలు తిని హాయిగా బతుకుతారో, తూటాలకు బలౌతారో తేల్చుకోవాలన్నారు.

తరువాయి 2లో

# నంబాల ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టులు లేఖ





*ఈ కబురు,ఢిల్లీ: మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. మావోయిస్టు జోనల్ కమిటీ పేరుతో లేఖ విడుదలైంది. ఆ లేఖలో నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు దారి తీసిన కారణాల్ని అందులో పేర్కొన్నారు.*

*'లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారంతో ఎన్ కౌంటర్ జరిగింది. 6నెలలుగా కేశవరావు మాడ్ ప్రాంతంలో ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలకు తెలుసు. కేశవరావు టీమ్‌లో ఉన్న ఆరుగురు ఇటీవలే లొంగిపోయారు. వాళ్లు ఇచ్చిన సమాచారంతో ఎన్ కౌంటర్. యూనిఫైడ్ కమాండో సభ్యుడు దేశ ద్రోహిగా మారాడు.*

తరువాయి 2లో

# తెలంగాణలో

## ఇక మీ ఆటలు సాగవు డిప్యూటీ సీఎం



*ఈ కబురు : నూతనంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి అప్పులు మిగిల్చాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనానికి,నియోజకవర్గంలోని 20.52 కోట్లతో మంజూరైన ఐదు 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన చేశారు.*

» 2లో



# ఫోన్ ట్యాపింగ్ కేసు.. అమెరికాలో ప్రభాకర్ రావుకు బిగ్ షాక్

ఈ కబురు, హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన సూత్రధారి ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో బిగ్ షాక్ తగిలింది. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ పెట్టుకున్న పిటిషన్‌ను అమెరికా ప్రభుత్వం తోసి పుచ్చింది. దీంతో, తెలంగాణ పోలీసులు.. అమెరికా నుంచి ప్రభాకర్ రావుని డిపోర్టు చేయించే ప్రయత్నం చేస్తున్నారు.

» 3లో



# కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై స్పందించిన కవిత



*ఈ కబురు,హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, తన సోదరుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. నోటీసులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తమ వైఫల్యాలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని ఆమె ఆరోపించారు.*

*భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు.*

తరువాయి 2లో

## అనవసరంగా చంపేస్తున్నారు.. పుతిన్‌ది పిచ్చి ప్రవర్తన
### ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు



ఇక, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీరుపైనా విమర్శలు గుప్పించారు. "జెలెన్‌స్కీ మాట్లాడే విధానం కూడా ఆయన దేశానికి ఏమాత్రం మేలు చేయదు. ఆయన మాట్లాడే ప్రతి మాటా సమస్యలు సృష్టిస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు. ఇకనైనా ఆపాలి. మూడేళ్ల క్రితం నేను అమెరికా అధ్యక్షుడిగా ఉండి ఉంటే.. ఈ యుద్ధం మొదలయ్యేదే కాదు. అసమర్థత, ద్వేషంతో మొదలైన ఈ ఉద్రిక్తతల జ్వాలలను ఆపేందుకు నేను ప్రయత్నిస్తున్నా" అని అమెరికా అధ్యక్షుడు రాసుకొచ్చారు.

ఉక్రెయిన్‌పై రష్యా ఆదివారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందిస్తూ.. అమెరికా మౌనంగా ఉంటే అది పుతిన్‌ను మరింత ఉత్సాహపర్చినట్లు అవుతుందని విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

## పాకిస్థాన్.. టెర్రరిజాన్ని టూరిజంగా భావిస్తోంది: ప్రధాని మోదీ



రూ.50వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను కచ్ జిల్లాలో ప్రారంభించిన అనంతరం భుజ్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. మే 26 నాటికి 11 ఏళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న ప్రధాని.. భారత్ జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. పాక్ పౌరులు తమ దేశం ఎక్కడ ఉందో ఆలోచించుకోవాలని సూచించారు. భారత్ పర్యాటక రంగాన్ని విశ్వసిస్తుండగా.. పాకిస్థాన్ మాత్రం ఉగ్రవాదాన్నే పర్యాటకంగా పరిగణిస్తోందన్నారు. ఇది యవత్ ప్రపంచానికే ప్రమాదకరమని తెలిపారు.

పాక్ ప్రజలారా.. మీరేం సాధించారు?

''నేను పాకిస్థాన్ ప్రజల్ని ఒక విషయం అడగాలనుకుంటున్నా. మీరు ఏం సాధించారు? నేడు భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. కానీ మీ పరిస్థితి ఏంటీ? ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిన వారు మీ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఉగ్రవాదం మీ పాలకులు, సైన్యానికి డబ్బు సంపాదించే మార్గం. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు పాక్ ప్రజలు ముందుకు రావాలి.సంతోషంగా,ప్రశాంతంగా జీవించండి'' అన్నారు.

15 రోజులు వేచి చూశాం..

''పహల్గాం ఘటన తర్వాత ఉగ్రవాదులపై పాకిస్థాన్ చర్యలు తీసుకుంటుందేమోనని మేం 15 రోజులు వేచి చూశాం. కానీ, ఉగ్రవాదమే వారికి ఆహార అస్త్రంగా మారినట్లు కనబడింది. మే 9 రాత్రి పాకిస్థాన్ మన పౌరులపై దాడి చేయడానికి ప్రయత్నించినప్పుడు, మన సైన్యం రెట్టింపు శక్తితో దాడి చేసి వారి వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాదంపై పోరులో మన సైన్యానికి స్వేచ్ఛనిచ్చాం. మానవత్వాన్ని రక్షించడం, ఉగ్రవాదం అంతం కోసమే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టాం'' అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# హైదరాబాద్‌కు రేవంత్..ఢిల్లీలోనే మహేశ్‌గౌడ్
## కేబినెట్ విస్తరణ మరోసారి వాయిదా



ముఖ్యమంత్రి వేచి చూసినా..

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఆదివారం రాత్రి ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌లు జరిపిన చర్చలకు కొనసాగింపుగా.. సోమవారం కూడా చర్చలు ఉంటాయని భావించారు. ఈ చర్చల్లో పాల్గొనేందుకే ముఖ్యమంత్రి సోమవారమంతా ఢిల్లీలో ఎవరినీ కలవకుండా వేచిచూశారు. అయితే సోమవారం సాయంత్రం 5 గంటలకు రాహుల్‌గాంధీతో సమావేశమైన కేసీ వేణుగోపాల్.. ఆదివారం రాత్రి సీఎం, పీసీసీ అధ్యక్షుడితో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు.

ముఖ్యమంత్రి అభిప్రాయాలను సైతం వెల్లడించారు. ఈ భేటీ కొనసాగుతున్న సమయంలోనే రాహుల్ కార్యాలయం నుంచి మహేశ్‌గౌడ్‌కు పిలుపు రావడంతో ఆయన వెంటనే తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్‌ని కలిశారు. ఈ సందర్భంగానే మహేశ్‌గౌడ్ మంత్రి పదవులు ఆశిస్తున్న వారి వివరాలను, పార్టీతో వారికి ఉన్న అనుబంధం, సీనియారిటీ, సామాజిక సమీకరణాలతో కూడిన ఒక నివేదికను రాహుల్ గాంధీకి అందజేశారు. పీసీసీ కార్యవర్గ కూర్పులో ప్రాధాన్యత ఇస్తున్న వారికి సంబంధించిన వివరాలతో మరో నివేదిక ఇచ్చారు.

ఈ అన్ని అంశాలపై కేసీ వేణుగోపాల్, మహేశ్‌గౌడ్‌లతో సుమారు గంటపాటు రాహుల్ చర్చలు జరిపారు. ఆ సమయంలోనే ముఖ్యమంత్రికి కూడా పిలుపు వస్తుందని అందరూ భావించినప్పటికీ, ఈ మేరకు రేవంత్‌రెడ్డికి ఎలాంటి సమాచారం రాలేదు. అయితే రాహుల్‌తో భేటీ అనంతరం మహేశ్‌గౌడ్ ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ఆయన్ను కలిశారు. రాహుల్‌తో చర్చల సారాంశాన్ని వివరించారు. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15న చివరిసారిగా రాహుల్‌గాంధీతో వ్యక్తిగతంగా సమావేశమైన రేవంత్‌రెడ్డి రాజకీయ అంశాలపై చర్చించారు. ఆ తర్వాత ఇప్పటివరకు వారి మధ్య భేటీ జరగలేదు.

ఆ పేర్లపైనే మరోసారి చర్చ

సోమవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ఇదివరకే గుర్తించిన పేర్లపైనే మరోమారు చర్చ జరిగినట్లు తెలిసింది. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి.సుదర్శన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వివేక్, కరీంనగర్ జిల్లా నుంచి ఆది శ్రీనివాస్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అమేర్ అలీఖాన్, పేర్లు తుది జాబితాలో ఉన్నాయి. వీరితో పాటు మహిళా కోటాలో ఎమ్మెల్సీ విజయశాంతి పేరును పరిశీలించినట్టు సమాచారం. కాగా వీరి విషయంలో ఏఐసీసీ ఆలోచనలకు, పీసీసీ ప్రతిపాదనలకు, ముఖ్యమంత్రి ఉద్దేశాలకు మధ్య వైరుధ్యం ఉందని అంటున్నారు. సామాజికవర్గాల వారీగా, జిల్లాల వారీగా ఆశావహుల ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరని నేపథ్యంలోనే చర్చలు అసంపూర్తిగా ముగిసినట్లు తెలుస్తోంది. అయితే ఒకరిద్దరు ఆశావహులకు మంత్రి పదవులు ఖచ్చితంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి పట్టుదలతో ఉండడం చర్చలు అసంపూర్తిగా ముగియడానికి ఒక కారణమనే వాదన కూడా వినిపిస్తోంది.

అలాగే ఒకరిద్దరి విషయంలో ఏఐసీసీ కూడా తీవ్ర పట్టుదలతో ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు బీసీ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మహేశ్‌గౌడ్ కోరుతున్నట్టు సమాచారం. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం అంశాలపై చర్చించేందుకు ఈ నెల 30న మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు.

మొదటి పేజీ తరువాయి

## కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు
### కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై స్పందించిన కవిత



భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.

''రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. 24 గంటల క్రితమే ప్రధాని సహా భాజపా అగ్రనేతలను రేవంత్ కలిశారు. ఇవాళ నాకు ఏసీబీ నుంచి నోటీసులు వచ్చాయి. మనీ లాండరింగ్‌లో రేవంత్ ప్రమేయంపై భాజపా నుంచి ఒక్క మాట కూడా లేదు. రేవంత్‌రెడ్డి నాయకుడిగా, పాలకుడిగా విఫలమయ్యారు. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తాను'' అని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు ఆయన తెలిపారు.

కేటీఆర్‌కు అండగా ఉంటాం: హరీశ్‌రావు

ప్రతీకార రాజకీయాలు రేవంత్‌రెడ్డి అభద్రతా భావానికి స్పష్టమైన సంకేతాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కల్పిత కేసులు న్యాయస్థానాల్లో నిలవబోవని, ప్రజామోదాన్ని పొందవని చెప్పారు. కేటీఆర్‌కు అండగా నిలుస్తామని, సత్యమే గెలుస్తుందని తెలిపారు.

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై స్పందించిన కవిత

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. నోటీసులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, తన సోదరుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. నోటీసులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తమ వైఫల్యాలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో భాగంగానే ఏసీబీ నోటీసులు జారీ చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. తమ పార్టీ నేతలకు వరుసగా నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉన్నట్లు తేటతెల్లమైందని ఆమె 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా తట్టుకొని నిలబడిన చరిత్ర కేసీఆర్ సైనికులకు ఉందన్నారు.



మొదటి పేజీ తరువాయి

## నంబాల ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టులు లేఖ

లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారంతో ఎన్ కౌంటర్ జరిగింది. 6నెలలుగా కేశవరావు మాడ్ ప్రాంతంలో ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలకు తెలుసు. కేశవరావు టీమ్‌లో ఉన్న ఆరుగురు ఇటీవలే లొంగిపోయారు. వాళ్లు ఇచ్చిన సమాచారంతో ఎన్ కౌంటర్. యూనిఫైడ్ కమాండో సభ్యుడు దేశ ద్రోహిగా మారాడు. రికీతో సహా పలువురు ద్రోహం చేయడంతో ఈ ఎన్ కౌంటర్. ఎన్‌కౌంటర్ ముందు రోజు నుంచి 20వేల మంది బలగాలు మా ప్రాంతాన్ని చుట్టి ముట్టాయి. 10 గంటల్లో ఐదు ఎన్‌కౌంటర్లు జరిపాయి. 60 గంటల పాటు బలగాలు మమ్మల్ని నిర్బంధించాయి. కేశవరావుని కాపాడుకునేందుకు 35మంది ప్రాణాల్ని అడ్డుపెట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు సురక్షితంగా బయటపడ్డారు. నంబాలను సజీవంగా పట్టుకుని ఎన్‌కౌంటర్ చేశారు.మమ్మల్ని వదిలి కేశవరావును సురక్షిత ప్రాంతాన్ని తరలించేందుకు ప్రయత్నించాం. కానీ మమ్మల్ని వదిలి కేశవరావు బయటకు వెళ్లేందుకు ఒప్పుకోలేదు. నాయకత్వాన్ని ముందుండి మాతోటే నడిచారు. ప్రాణాల్ని ఫణంగా పెట్టారు. మా నాయకుడిని కాపాడు కోవడంలో మేం విఫలమయ్యాం. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అయితే, మరో మృతదేహాన్ని మేం తీసుకెళ్లాం. దాయాది పాకిస్తాన్ కోరితే కాల్పుల విరమణకు అంగీకరించిన కేంద్రం.. తాము చర్చలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆ లేఖలో అసహనం వ్యక్తం చేశారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. అమెరికాలో ప్రభాకర్ రావుకు బిగ్ షాక్

ఈ కబురు, హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన సూత్రధారి ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో బిగ్ షాక్ తగిలింది. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ పెట్టుకున్న పిటిషన్‌ను అమెరికా ప్రభుత్వం తోసి పుచ్చింది. దీంతో, తెలంగాణ పోలీసులు.. అమెరికా నుంచి ప్రభాకర్ రావుని డిపోర్టు చేయించే ప్రయత్నం చేస్తున్నారు.

వివరాల ప్రకారం.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన గత సంవత్సరం నవంబర్ 29న తనపై రాజకీయ కక్షతోనే తెలంగాణ ప్రభుత్వం కేసు పెట్టిందని.. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికా ప్రభుత్వానికి పిటిషన్ అందజేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనకు ఊహించని షాక్ తగిలింది. ఈ మేరకు ఆయన ఇచ్చిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన అక్కడి ప్రభుత్వం ప్రభాకర్ రావును అభ్యర్థనను తోసిపుచ్చింది. తమ దేశంలో ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించబోమని తేల్చి చెప్పింది. దీంతో, ఆయన అమెరికాను వీడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇదిలా ఉండగా.. ఇంటర్‌పోల్ గత మార్చి 10న జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసుల అమలు ప్రక్రియను అమెరికా ప్రభుత్వం ముమ్మరం చేసింది. అయితే, ప్రభాకర్ రావును భారత్‌కు పంపించేందుకు యూఎస్ హోమ్‌ల్యాండ్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ సంస్థ పూర్తి బాధ్యతలు తీసుకున్నట్లుగా సమాచారం. ప్రభాకర్‌ను ఎలాగైనా తెలంగాణకు తీసుకురావాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు వచ్చే నెల 20న విచారణకు నాంపల్లి కోర్టులో హాజరు కావాల్సి ఉంది. ఒకవేళ ఆయన కోర్టుకు హాజరు కాని పక్షంలో ప్రకటిత నేరస్థుడిగా పరిగణించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ప్రభాకర్ రావు పాస్‌పోర్టుని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణలో ఇక మీ ఆటలు సాగవు : డిప్యూటీ సీఎం



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనానికి,నియోజకవర్గంలోని 20.52 కోట్లతో మంజూరైన ఐదు 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... నా నియోజకవర్గంలో పాటు కల్వకుర్తి ప్రాంతం అంటే కూడా నాకు అపారమైన ప్రేమ ఉందని, గతంలో ఎన్నోసార్లు ఈ ప్రాంతంలో పర్యటించానని తెలిపారు. ఈ ప్రాంతంలోని ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయ రంగం, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ ఉంటారని, మీ బాధలను గమనించిన స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లను మంజూరుకు పట్టుబట్టారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి సాగునీరును త్వరలో ఉదండాపూర్ లేదా వట్టెం నుండి వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేస్తూ రైతులను మోసం చేశారని, లక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కాళేశ్వరం నిర్మిస్తే నేడు వృధాగా ఉండిపోయిందని, మన రాష్ట్రంలో గోదావరి కృష్ణ నదులు ప్రవహిస్తున్న వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేక పోయారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతుందని, చేసే పనులు మాత్రమే చెప్పుకుంటుందని సూచించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఏ స్కీములు కూడా ఆపకుండా కొనసాగిస్తూ వాటికి తోడుగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొత్త పథకాలను తీసుకొస్తూ పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో 1008 కోట్ల రూపాయలతో సన్నబియ్యంకు, 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 11.40 కోట్లు, రైతు భరోసా పథకం కింద 12 వేల చొప్పున 15.750 కోట్లు, రైతు రుణమాఫీ కోసం 22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్ లో పడుకొని రాష్ట్రానికి నష్టం జరుగుతుందని గగ్గోలు పెడుతున్నాడని, రాష్ట్రంలో ఎవరికి ఏమి జరగడం లేదు, కేవలం మీ కుటుంబంలోని నలుగురికి మాత్రమే నష్టం జరుగుతుందని అన్నారు. ఇకముందు రాష్ట్రంలో మీ ఆటలు సాగవని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఒక అగ్రగామిగా నిలిపి చూపిస్తామని ప్రజలకు కార్యకర్తలకు భట్టి ఒక భరోసా కల్పించారు. అంతకుముందు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అత్యధిక నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కూడా ఈ ప్రాంత వ్యక్తి కావడం మన అదృష్టమని పేర్కొన్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు రాష్ట్ర వ్యాప్తంగా 25 ఎకరాల్లో 200 కోట్ల చొప్పున నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని, రాష్ట్రంలోని విద్యార్థులందరూ ఒకే కుటుంబంగా ఉంటూ చదువుకోవాలనేదే ఈ రాష్ట్ర ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని 40% మిస్ చార్జీలు, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచడం ఒక గొప్ప విషయమని కొనియాడారు. గతంలో ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తే నేడు 20 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇస్తూ, 3.25 లక్షల మంది ప్రజలకు సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలోని ఎవ్వరు కూడా ఇల్లు లేకుండా ఉండకూడదు అనే ఉద్దేశంతో బృహత్తరమైన కార్యక్రమానికి రేవంతు శ్రీకారం చుట్టారని, తొలి విడత కింద ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు మంజూరు చేశామని, ఇంకా మిగిలిపోయిన వారిని కూడా దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో రెండు, మూడు విడతల్లో కూడా ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అంతకు ముందు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ... అడిగిన వెంటనే మా నియోజకవర్గంలో ప్రేమతో ఎనిమిది సబ్ స్టేషన్లు,132/ 11 కె.వి విద్యుత్ ఉప కేంద్రం మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా పాలనను గాలికి వదిలేసినందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి ఆమనగల్ రెండు మున్సిపాలిటీలకు నూతన ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు మంజూరు చేశారని, ముఖ్యంగా ప్రాంతంలోని సాలార్ పూర్ అంతారం వెంకటాపూర్ గ్రామాలలో చిన్నపాటి వర్షం వస్తే చాలు కరెంటు కు అంతరాయం జరుగుతుందని తెలిపిన వెంటనే కావలసిన కేబుల్ వైరు స్తంభాలు మంజూరు చేశారని పేర్కొన్నారు. త్వరలో తలకొండపల్లి కడ్తాల్ ప్రాంతాలకు కూడా సాగునూరు వచ్చే విధంగా చూడాలని భట్టి విక్రమార్కను కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, డిసిసిబి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , ఏఎంసి చైర్మన్ యాట్ల గీతనరసింహ, ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దోకురు ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్, చైర్మన్ కేశవరెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

## భారీ వర్షాలకు ముంబయి అతలాకుతలం





రెండు వారాల క్రితమే ప్రారంభించిన ఈ భూగర్భ కారిడార్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆచార్య ఆత్రే చౌక్, వర్లి స్టేషన్ల మధ్య రైలు సర్వీసులను నిలిపివేశారు. ఆయా స్టేషన్లలోకి నీరు ప్రవహించడంతో పలువురు ప్రయాణికులు చిక్కుకుపోయారు. మెట్రో కోచ్‌ల్లోకి నీరు ప్రవేశించడం, ఎస్కలేటర్లు మూసివేయడం వంటి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. 'ఆచార్య ఆత్రే చౌక్ స్టేషన్ వద్ద దృశ్యం జలపాతాన్ని తలపించింది. మెట్ల పైనుంచి నీరు ఉప్పొంగుతోంది' అని ఒక ప్రయాణికుడు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టు పెట్టాడు. అలాగే, వర్లి స్టేషన్‌లో ప్లాట్‌ఫాం నుంచి నీరు కోచ్‌ల లోకి ప్రవేశించినట్లు సమాచారం. కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, వాడాలా, హింద్ మాతా, కెంప్స్ కార్నర్, చర్చిగేట్, చించ్పోకలి, దాదర్ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో వాహనాల రాకపోలు నిలిచిపోయాయి. ముంబయిలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. కొన్ని ప్రదేశాల్లో భారీగా వర్షపాతం నమోదైంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో కుండపోతగా వర్షం కురుస్తోంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 11 సమయానికి బీఎంసీ పరిధిలోని చాలా ప్రదేశాల్లో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా దక్షిణ ముంబయి వానల ప్రభావం తీవ్రంగా ఉంది. సోమవారం మధ్యాహ్నం ఐఎండీ ముంబయి, థానే, రాయగడ్, రత్నగిరి ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాలతో పాటు వీటి పొరుగు జిల్లాల్లో కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ఉదయం వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని పేర్కొంది. బీఎంసీ పరిధిలో ఉదయం 11 గంటల నాటికి నారిమన్‌పాయింట్ స్టేషన్ (252 మి.మి.), బైకుల్లా ఈవార్డ్ (213మి.మి.), కొలాబా (207మి.మి.), డు టకి స్టేషన్ (202మి.మి.), మెరైన్ లైన్స్, చందన్‌వాడీ (180 మి.మి.), మెమోన్‌వాడ (183 మి.మి.), వర్లీ (171 మి.మి.) వర్షపాతం నమోదైంది. నేటి ఉదయం కొలాబాలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఇక కొలాబా అబ్జర్వేటరీలో మే నెలలో వర్షపాతం 295 మి.మి. గా నమోదైంది. మే నెలలో 107 ఏళ్లలో కురిసిన అత్యధిక వర్షపాతం ఇదే. 1918లో అత్యధికంగా 279.4 మి.మిగా నమోదైంది. కానీ, ఇప్పుడు ఆ రికార్డు బద్ధలైంది. ఈ సారి మహారాష్ట్రలో పది రోజుల ముందుగానే.. నైరుతి రుతుపవనాల ప్రభావం మొదలైంది. సాధారణంగా జూన్ 5 నుంచి ఇవి ప్రారంభమవుతూ ఉంటాయి. 1990 తర్వాత సీజన్ కంటే ఇంత ముందుగా ముంబయిలో వర్షాలు పడటం ఇదే తొలిసారి.ముంబై మునిగింది. దేశ ఆర్థిక రాజధాని వర్షాలతో అతలాకుతలమైంది. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాత్రి నుంచి ముంబైలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ముంబై మహానగరానికి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కుండపోతవానకు నగరం నరకంలా మారింది. రవాణా స్తంభించి పోయింది. రోడ్లు చెరువుల్లా మారడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన కూడళ్లలో భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాక్‌లపైకి వాన నీరు చేరడంతో రైల్వే సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. మే 10న ప్రారంభమైన వర్లీ మెట్రో స్టేషన్‌కు వరదనీరు పోటెత్తింది. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రైన్ వచ్చే వరకు, వచ్చిన తర్వాత ట్రైన్ లోపలికి వెళ్లేందుకు వినియోగించే స్టేషన్ గేట్ల వరకు మాత్రమే కాకుండా ప్లాట్‌ఫామ్‌లను నీరు ముంచెత్తింది. వెలుగులోకి వచ్చిన ఆ వీడియోల్లో ప్లాట్ ఫామ్ పూర్తిగా బురద నీటితో నిండిపోయి ఉండటాన్ని చూడొచ్చు. అంతేకాదు, మెట్రో లోపల తీసిన మరో వీడియోలో పైకప్పులో లీకేజీ కారణంగా ప్లాట్‌ఫారమ్‌పై నుండి నీరు ప్రవహించింది. భారీ ఎత్తున నీరు నిలిచిపోవడంతో మెట్రో సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. అయితే, అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్‌లో వరదకు కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడమే కారణమని తెలుస్తోంది. ముంబై మూడు లైన్ల అండర్‌గ్రౌండ్ మెట్రో‌స్టేషన్‌ను బాంద్రాకుర్లా కాంప్లెక్స్ నుండి వర్లిలోని ఆచార్య అత్రే చౌక్ వరకు సేవల్ని అందిస్తోంది. ఈ మెట్రో సేవలు ఈ నెల ప్రారంభంలో మే 10న అందుబాటులోకి వచ్చాయి. ఇటీవలే ప్రారంభమైన మెట్రో‌స్టేషన్‌ను వరద నీరు ముంచెత్తడంతో మౌలిక సదుపాయాల గురించి ప్రశ్నలు తలెత్తాయి.



# బీహెచ్ఈఎల్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఆత్మీయ సమ్మేళనంలో బీహెచ్ఈఎల్ పూర్వ విద్యార్థులు

**ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు**

ఈకబురు, శేరిలింగంపల్లి : పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులంతా 25 ఏళ్ల తరువాత మరోసారి కలుసుకున్నారు. జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకొని, నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవిత గమనంలో వివిధ స్థాయిలో ఉన్నవారంతా తమ స్థాయిని మరిచి మరోసారి చిన్న పిల్లలైపోయారు. నగరంలోని బీహెచ్ఈఎల్ ప్రభుత్వ పాఠశాల 200001వ బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి సందడి చేశారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట,పాటలు, డ్యాన్సులతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొడాలి రాజేష్, సృజన, భార్గవి, సీ హెచ్ శ్రీనివాస్, వనమాలి స్వప్న, భవాని. సుచేత, గుర్రపు సతీష్, ఝాన్సీ రాణి, నవీన్ సునీల్ శివకుమార్, శశి, పవన్, శ్రీనివాస్ లతో పాటు పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు విరాళం అందించిన సాయిబాబా

మొదటి పేజీ తరువాయి



ఆలయ కమిటీ సభ్యులతో మాజీ కార్పొరేటర్ సాయిబాబా

ఈకబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురానగర్ లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి భారీ విగ్రహ ఏర్పాటు కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా విరాళం అందించారు. ఈ మేరకు సోమవారం ఖాజాగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తనను కలిసిన ఆలయ కమిటీ సభ్యులకు 1లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటులో పాలుపంచుకునే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు. మన సాంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, ఆంజనేయ స్వామి ధైర్యానికి, పరాక్రమానికి మారుపేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు కిషోర్, అవినాష్, వినయ్, సంగమేష్, సంతోష్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ను బెదిరిస్తే తీవ్ర పరిణామాలు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా



ఈ కబురు: భారత ప్రజలను, దేశ సైన్యాన్ని ఎవరైనా బెదిరింపులకు గురిచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచానికి భారత్ స్పష్టమైన సందేశం పంపిందని నొక్కి చెప్పారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో సోమవారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఉగ్రవాదులు ఉరిలో భారత్‌పై దాడి చేశారు, మేము సర్జికల్ స్ట్రైక్‌తో ప్రతీకారం తీర్చుకున్నాం. వారు పుల్వామాలో అటాక్ చేయగా వైమానిక దాడి చేశాం. ఆపై ఉగ్రవాదులు పహెల్గాంను లక్ష్యంగా చేసుకున్నప్పుడు ఆపరేషన్ సిందూర్‌తో ధీటుగా సమాధానమిచ్చాం. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ రక్షణ విధానంలో మార్పు వచ్చింది' అని వ్యాఖ్యానించారు. పహెల్గాం నిందితులు ఎక్కడున్నా వారిని మట్టుబెడతాం అని తెలిపారు.

గత ప్రభుత్వాల హయాంలో ఉగ్రవాద దాడులకు తరచుగా సమాధానం లభించలేదని, బలహీనమైన ప్రతిస్పందనలు ఎదురయ్యాయని ఆరోపించారు. కానీ భారత్ ప్రస్తుతం తన వ్యూహాన్ని మార్చుకుందని, ప్రతి చర్యకూ బలంగా ప్రతిస్పందిస్తుందని చెప్పారు. దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించడానికి కట్టుబడి ఉన్నామని, 2026 మార్చి 31 నాటికి దానిని అంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాక్రేను గుర్తు చేసుకున్న అమిత్ షా ఆయన బతికుంటే ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించే వారని తెలిపారు.

# టాలీవుడ్‌లో ఆ నలుగురు నీచంగా ప్రవర్తిస్తున్నారు.. కలకలం సృష్టిస్తోన్న దిల్ రాజు వ్యాఖ్యలు

ఈ కబురు:టాలీవుడ్‌లో ఎవరిదారి వారిదేనని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారని, ఇవాళ తాను మాట్లాడుతున్నాని, కానీ తామంతా కలిసి కదా మీడియాతో మాట్లాడాలి అని కామెంట్ చేశారు. సినిమా ఇండస్ట్రీ వివాదంపై ఇవాళ ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దిల్ రాజు ఇండస్ట్రీకి చెందిన వారిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అవేంటో ఈ లింక్ ఓపెన్ చేసి చూడండి.

ప్రపంచ దేశాలను గడగడలాడించిన కొవిడ్19 వైరస్ మళ్లీ కోరలు చాస్తోంది. క్రమక్రమంగా భారత్‌లో కేసుల సంఖ్య పెరుగుతున్నది. ప్రస్తుతం దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య 1,011కి చేరింది. గత వారం రోజుల్లోనే 750 మందికి కరోనా బారిన పడ్డారని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఇవాళ రాష్ట్రాల వారీగా కేసుల వివరాలను వెల్లడించింది. ఇందులో అత్యధికంగా 430 కేసులు నమోదు కాగా తెలంగాణ, గోవా, ఛత్తీస్‌గఢ్, బిహార్ రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున కేసులు ఉన్నాయని పేర్కొంది. ఏపి రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదయ్యాయో ఈ లింక్ ఓపెన్ చేసి చూడండి. హిందూ మతంపై దాడులు జరుగుతుంటే, భావోద్వేగాలు వ్యక్తపరచడం పౌర హక్కని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయన్నారు. ఈవీఎంలపై రాజకీయ లబ్ధి కోసం కొన్ని పార్టీలు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఏపీలో వైసీపీ గెలిచినప్పుడు ఈవీఎంలు బాగున్నాయని, ఓడిన తర్వాత ట్యాంపర్ అయ్యాయంటూ ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి గెలవబోతుందని జోస్యం చెప్పారు. చెన్నై వేదికగా పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పూర్తి వార్త కోసం ఈ లింక్‌ను ఓపెన్ చేసి చూడండి. సన్నిహితులు, స్నేహితులతో కలిసి సరదాగా పేకాట ఆడటం నైతికంగా తప్పు కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కర్ణాటకలోని హనుమంత రాయప్ప అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి సరదాగా రోడ్డు పక్కన పేకాట ఆడుతుండగా పోలీసులు అతన్ని పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ కారణంగా ఆయనను ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ బోర్డు డైరెక్టర్ పదవి నుంచి తొలగించారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన హనుమంత రాయప్ప సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. దీనిపై సంచలన తీర్పుని ఇచ్చింది న్యాయస్థానం





# మళ్లీ కరోనా కలవరం..

## ఢిల్లీలో 104 క్రియాశీల కేసులు.. మొదటిస్థానంలో కేరళ



కరోనా వైరస్ గురించి పూర్తిగా మర్చిపోతున్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. ఢిల్లీలో కరోనా కేసులు 100 దాటాయి.

ఈ కబురు: దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్‌కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియం గత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

**రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..**

కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా ఉన్నాయి. కేరళలో అత్యధికంగా 430 క్రియాశీల కేసులు ఉండగా.. మహారాష్ట్ర (209), ఢిల్లీ (104), గుజరాత్ (83), తమిళనాడు (69), కర్ణాటక (47), ఉత్తరప్రదేశ్ (15), రాజస్థాన్ (13), పశ్చిమబెంగాల్ 12, పుదుచ్చేరి 9, హరియాణా 9, ఏపీ 4, మధ్యప్రదేశ్ 2, తెలంగాణ, గోవా, ఛత్తీస్‌గఢ్‌లలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. తాజాగా బిహార్‌లో ఒక కేసు నమోదైనట్లు సమాచారం. అయితే, కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.

# గచ్చిబౌలిలో ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



సమస్యలపై స్థానికులతో చర్చిస్తున్న కార్పొరేటర్

**నల్లగండ్లలో రూ 40 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల పరిశీలన**

ఈకబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల గ్రామంలో 40 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి పరిశీలించారు. స్థానిక కాలనీ వాసులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా అత్యుత్తమ ప్రమాణాలను పాటించాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పనులు చేపట్టి అన్ని కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, గిరి, రమేష్, రంగస్వామి, చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్ మల్లికార్జున,పండు, రమేష్, వెంకట్ , చంద్రశేఖర్, సాయి కుమార్, క్రాంతి, శ్రీధర్, దిలీప్, శ్రీనివాస్, విజయ్, వినయ్ తో పాటు నల్లగండ్ల గ్రామస్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలను తాకిన నైరుతి రుతుపవనాలు



నైరుతి రుతు పవనాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

ఈ కబురు,హైదరాబాద్: నైరుతి రుతు పవనాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే మూడు రోజుల్లో మిగిలిన ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు ఐఎండీ తెలిపింది.

ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షా లు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షా లు కురుస్తాయని, ఇతర జిల్లాల్లో తేలికపాటి వర్షా లు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

# సీఎం సార్‌ను తీసుకుని గృహప్రవేశానికి రండి!



'ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డా. రేవంత్ సార్ ఇల్లిచ్చిండు. మీరు డబ్బులిస్తున్నారు. ఈ రోజు కూడా శ్లాబ్‌కు రూ.2 లక్షలు వచ్చాయి. రేవంత్‌రెడ్డి సార్‌ను తీసుకుని మీరు గృహప్రవేశానికి రావాలి.

**మంత్రి పొంగులేటికి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆహ్వానం**
**లబ్ధిదారులకు రూ.14.44 కోట్లు విడుదల**

ఈ కబురు, హైదరాబాద్: 'ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డా. రేవంత్ సార్ ఇల్లిచ్చిండు. మీరు డబ్బులిస్తున్నారు. ఈ రోజు కూడా శ్లాబ్‌కు రూ.2 లక్షలు వచ్చాయి. రేవంత్‌రెడ్డి సార్‌ను తీసుకుని మీరు గృహప్రవేశానికి రావాలి. యాటను కోసి.. సీఎం సార్ ఇస్తున్న సన్న బియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి' అంటూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు లక్ష్మి ఆహ్వానించారు. దీనికి స్పందించిన మంత్రి 'మాకు పప్పన్నం పెడితే చాలు' అని అన్నారు. సోమవారం సచివాలయం నుంచి పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.14.44 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో 47,335 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. ఇందులో 7,824 ఇళ్లకు పునాది, 895 ఇళ్లకు గోడల నిర్మాణం, మరో 64 ఇళ్లకు శ్లాబ్ వరకు పూర్తయ్యాయి. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులను విడుదల చేస్తున్నాం. ఇప్పటివరకు రూ.68.08 కోట్లు అందించాం. లబ్ధిదారులు 400 600 చదరపు అడుగుల మధ్య తమ స్థలానికి అనుగుణంగా ఇష్టమైన రీతిలో ఇంటిని నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించాం. రాష్ట్రంలో సుమారు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోంది' అని మంత్రి వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# భారత్‌తో శాంతి చర్చలకు సిద్ధమే

ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ భారత్‌తో శాంతి చర్చల విషయాన్ని ప్రస్తావించారు. చర్చలకు సిద్ధమంటూనే కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం సహా అన్ని సమస్యలపై ఇరు దేశాలు చర్చించాలంటూ షరతు విధించారు. నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్ చేరుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...భారత్‌తో శాంతి చర్చలకు సిద్ధమేనని పాక్ ప్రధాని తెలిపారు. భారత్ యుద్ధ మార్గాన్ని ఎంచుకుంటే తామూ దీటుగానే స్పందిస్తామంటూ హెచ్చరించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమకు అప్పగిస్తేనే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

ఇస్తాంబుల్: 'ఆపరేషన్ సిందూర్' తర్వాత తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ తొలిసారి భేటీ అయ్యారు. ఇస్తాంబుల్‌లో ఆదివారం వీరి సమావేశం జరిగింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పాక్ ప్రధాని చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. "నా ప్రియమైన సోదరుడు ఎర్డోగాన్‌తో గౌరవప్రద భేటీ జరిగింది. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో మాకు అండగా నిలిచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇరు దేశాల పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. పాక్‌తుర్కియే స్నేహబంధం సుదీర్ఘకాలం కొనసాగాలి" అని షెహబాజ్





## ట్రంప్ ఏఐ వీడియోతో స్కామ్.. మోసపోయిన 200 మంది

ఏఐ ద్వారా జరిగే మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈసారి ఏకంగా అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతోనే భారీ స్కామ్ జరిగింది. అది కూడా మనదేశంలోని కర్ణాటక రాష్ట్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సైబర్ నేరగాళ్లు కర్ణాటకలో డొనాల్డ్ ట్రంప్‌తో కూడిన ఏఐ వీడియో ద్వారా దాదాపు 200 మంది నుంచి రూ. 2 కోట్లకు పైగా కొల్లగొట్టిన ఘటన కలకలం రేపుతోంది. ట్రంప్‌నకు చెందిన హోటల్ షేర్లలో పెట్టుబడుల ద్వారా భారీ లాభాలు పొందవచ్చని చెబుతున్న వీడియోను సైబర్ మోసగాళ్లు రూపొందించారు. తక్కువ సమయంలో ఎక్కువ రివార్డులు పొందవచ్చనే అత్యాశ చూపి వారందరి నుంచి డబ్బులు కొల్లగొట్టారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ సైబర్ కేసులు ఎక్కువగా బెంగళూరు, తుముకూరు, మంగళూరు, హావేరిలలో నమోదయ్యాయి. ఒక్క హావేరిలోనే 15 మందికి పైగా ఈ స్కామ్‌లో డబ్బు పోగొట్టుకున్నారు. 'డోనాల్డ్ ట్రంప్ రెంటల్ యాప్' ద్వారా సైబర్ మోసగాళ్లు మొదట్లో ఖాతాలు తెరిచేందుకు రూ. 1,500 చెల్లించాలని, ఆ తర్వాత అధిక లాభాలు, వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడి అవకాశాలిస్తామని బాధితులకు ఆశ చూపించారు. వారికిచ్చిన నకిలీ యాప్‌లో కంపెనీ ప్రొఫైల్స్‌ను రాయడం వంటి పనులు అప్పగించారు. పని పూర్తయిన డ్యాష్‌బోర్డులో 'ఎర్నింగ్' కనిపించేది. కానీ ఆ తర్వాత డబ్బులు రాలేదని బాధితులు గుర్తించారు.ఈ ఏడాది జనవరి 25 నుంచి ఏప్రిల్ 4 మధ్య రూ. 5,93,240 డిపాజిట్ చేశానని ఓ బాధితుడు చెప్పాడు. డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన హోటల్‌లో ఇన్వెస్ట్ చేయాలని తనకు ట్రంప్ యూట్యూబ్ వీడియో వచ్చిందని, వారు అడిగిన మొత్తం చెల్లించమని చెప్పినట్టు పేర్కొన్నాడు. తనకు ప్రతిరోజూ రూ. 30 అకౌంట్లో వచ్చేదని, రూ. 300 దాటిన తర్వాత మాత్రమే విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉండేది. ఆ తర్వాత మరింత పెట్టుబడి పెట్టాలని అడిగేవారని, అలా రూ. 5000తో మొదలుపెట్టి రూ. లక్ష వరకు పెట్టానని చెప్పాడు. చివరికి విత్‌డ్రా చేయాలంటే పన్నులు కట్టాలని అడిగినట్టు తెలిపాడు. తమకిచ్చిన యాప్ డ్యాష్‌బోర్డులో చాలా ఎక్కువ సంపాదించినట్టు ఉన్నప్పటికీ, వాస్తవంలో తామే మోసపోయినట్టు గుర్తించామని పేర్కొన్నాడు. ఈ స్కామ్‌కు సంబంధించి హావేరి సైబర్ క్రైమ్ ఎకనామిక్స్ అండ్ నార్కోటిక్స్ పోలీసులు బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




## ఇండిగోలో మరింత వాటా విక్రయిస్తున్న సహ వ్యవస్థాపకుడు రాకేష్ గంగ్వాల్

దేశీయ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో సహ వ్యవస్థాపకుడు రాకేష్ గంగ్వాల్ మరోసారి సంస్థలో వాటా విక్రయించనున్నట్టు ప్రకటించారు. కొన్నేళ్ల నుంచి ఆయనకు, సంస్థ మరో వ్యవస్థాపకుడైన రాహుల్ భాటియా విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. దీని కారణంగా రాకేష్ గంగ్వాల్ క్రమంగా సంస్థలో తన వాటాను తగ్గిస్తూ వస్తున్నారు. తాజాగా బ్లాక్ డీల్ ద్వారా సంస్థలో 3.4 శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ఈ వాటా విలువ 803 మిలియన్ డాలర్లు(రూ. 6,833 కోట్లు). రాకేష్ గంగ్వాల్ ఒక్కో షేర్‌ను రూ. 5,175 ఫ్లోర్ ధరకు విక్రయించాలని భావిస్తున్నారు. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఇండిగో షేర్ ధర రూ. 5,420 వద్ద ఉంది. దీంతో పోలిస్తే రాకేష్ గంగ్వాల్ 4.5 శాతం తగ్గింపుతో వాటాను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. 2006లో ఇండిగో సంస్థను రాహుల్ భాటియాతో కలిసి రాకేష్ గంగ్వాల్ స్థాపించారు. ప్రస్తుతం రాకేష్ గంగ్వాల్ యూఎస్ ఇండిగో సౌత్‌వెస్ట్ డైరెక్టర్ల బోర్డుకు అధ్యక్షత వహిస్తున్నారు. 2022లో కంపెనీ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లోని కొన్ని నియమాలలో మార్పుపై భాటియాతో వివాదం తరువాత ఇండిగో బోర్డు నుండి వైదొలిగిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి నెమ్మదిగా సంస్థకు దూరమవుతూ వచ్చారు. 2022లో రాకేష్ గంగ్వాల్ కుటుంబానికి ఇండిగో సంస్థలో 36.6 శాతం వాటా ఉండగా, ప్రస్తుతం 13.5 శాతానికి తగ్గించుకున్నారు.

**ఐదేళ్లుగా ప్రమోటర్ల మధ్య విభేదాలు**

ఇండిగో సంస్థ ప్రమోటర్ల మధ్య గత కొన్నేళ్లుగా విభేదాలు ముదురుతున్నాయి. 2019 ప్రథమార్థంలో రాకేష్ గంగ్వాల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి కీలక అంశాలపై లేఖ రాశారు. సంస్థలో గవర్నెన్స్ లోపాలు తీవ్రస్థాయికి చేరాయని, సంస్థ నిర్వహణ సాధారణ పాన్ షాప్ కంటే దారుణంగా ఆరోపణలు చేశారు. మరో ప్రమోటర్ రాహుల్ భాటియాతో పాటు ఆయన సంస్థల లావాదేవీలు సందేహాస్పదంగా ఉన్నాయని ఆరోపించారు. రాహుల్ భాటియాకు అసాధారణ స్థాయిలో నియంత్రణాధికారాలు ఇచ్చే విధంగా కంపెనీ షేర్ హోల్డర్ల ఒప్పందాలు జరిగినట్టు సెబీకి పంపిన లేఖలో వివరించారు. ఒకప్పుడు ఉన్నతస్థాయిలో ఉన్న కంపెనీ విలువలు తప్పుదారి పడుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే ఉంటే సంస్థ ఎదుర్కొనబోయే సవాళ్లు తీవ్రంగా ఉంటాయని, తక్షణ దీన్ని సరిదిద్దే చర్యలు అవసరమని సెబీకి తెలిపారు. ఇదే విషయాన్ని ఆయన ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పౌర విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్‌కు కూడా లేఖ ద్వారా తెలియజేశారు.

## 7000mAh బ్యాటరీతో ఐకూ నియో 10 గేమింగ్ ఫోన్




ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఐకూ మరో కొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్‌లో లాంచ్ చేసింది. నియో సిరీస్‌లో 10ను (iQOO Neo 10) తాజాగా తీసుకొచ్చింది. గేమింగ్ ప్రియులను దృష్టిలో పెట్టుకుని ఈ ఫోన్ విడుదల చేసింది. 144 ఎఫ్‌పీఎస్ గేమింగ్‌తో ఈ సెగ్మెంట్‌లో వస్తున్న తొలి ఫోన్ తమదేనని కంపెనీ పేర్కొంది. దీంతో పాటు 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 120W ఫాస్ట్ ఛార్జింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.

నియో 10 స్మార్ట్‌ఫోన్ 6.78 అంగుళాల 1.5K అమోలెడ్ స్క్రీన్‌తో వస్తోంది. 144Hz రిఫ్రెష్ రేటు ఉంది. 5,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 4 ప్రాసెసర్ ఉంది. గేమింగ్ కోసం క్యూ1 చిప్‌సెట్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15తో వస్తోంది. ఇందులో 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 882 ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ లభిస్తోంది. 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఉంది. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ముందూ, వెనుక కెమెరాలో 4k వీడియోలు రికార్డ్ చేయొచ్చు. గేమింగ్ సమయంలో ఫోన్ ఓవర్ హీట్ కాకుండా 7000mm sq వ్యాపర్ ఛాంబర్ థర్మల్ మేనేజ్‌మెంట్ ఉంది.

ఐకూ నియో 10లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 120W ఫాస్ట్ ఛార్జింగ్‌తో వస్తోంది. ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఐపీ 65 రేటింగ్ ఉన్నాయి. బరువు 206 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే ఈ ఫోన్ మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+128జీబీ వేరియంట్ రూ.31,999కు లభిస్తుంది. 8జీబీ+256జీబీ వేరియంట్ రూ.33,999, 12జీబీ+256జీబీ వేరియంట్ రూ.35,999గా నిర్ణయించారు. హైఎండ్ వేరియంట్ 16జీబీ+512జీబీ స్టోరేజీతో వస్తోంది. దీని ధరను రూ.40,999గా నిర్ణయించారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. జూన్ 3 నుంచి అమెజాన్, ఐకూ ఇండియా ఈ స్టోర్లలో లభ్యమవుతుంది.

## గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఆర్బీఐ బ్యాడ్ న్యూస్.. బంగారం విలువపై భారీగా తగ్గించిన రుణం..!!



గోల్డ్ లోన్ కి సంబంధించి కొత్త రూల్స్ అమల్లోకి వచ్చాయి. రీసెంట్ గా ఆర్బీఐ కొత్త రూల్స్ ప్రతిపాదించింది. అతి త్వరలో ఈ రూల్స్ అనేవి అమలు లోనికి వచ్చే కావడానికి అవకాశం ఎక్కువగా ఉంది. ఈ రూల్స్ వలన మనకి కొన్ని లాభాలు ఉన్నాయి. కొన్ని నష్టాలు ఉన్నాయి. ప్రస్తుతం మారిన రూల్స్ ప్రకారం గోల్డ్ లోన్స్ పై ఇచ్చే రుణం తగ్గిపోయింది. దీన్నే ఎల్టివీ తగ్గించడం అంటారు. అంటే లోన్ టు వాల్యూ రేషియో అని అర్థం.

ఉదాహరణకు మీరు రూ. 1 లక్ష విలువైన బంగారాన్ని బ్యాంక్ కి వెళ్లి తాకట్టు పెట్టారు అనుకుందాం. గోల్డ్ లోన్ కోసం తాకట్టు అంటే ప్లెడ్జ్ చేశారు అని అర్థం. అప్పుడు మీకు బ్యాంకు లక్ష రూపాయల లోన్ శాంక్షన్ చేయదు. మార్కెట్ వాల్యూ పరంగా లక్ష రూపాయల విలువైన బంగారాన్ని తాకట్టు పెడితే, బ్యాంకు మీకు రూ. 75000 లోన్ ని శాంక్షన్ చేస్తుంది. ఇక్కడ ఎల్టివీ రేషియో చూసుకున్నట్లయితే 75% అని అర్థం.

ఆర్బీఐ సూచన చేసిన కొత్త రూల్ ప్రకారం, ఇక్కడి నుండి ఏ బ్యాంక్ అయినా NBFC అయినా సరే ఏ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయినా సరే ఎల్టీవీ ని 75% కంటే తక్కువే ఆఫర్ చేయాలి. ఇక్కడి నుండి 75% కంటే ఎక్కువ ఎల్టీవీని ఆఫర్ చేయడానికి లేదు. ఇది కొత్త రూల్ ఎందుకంటే కొన్ని NBFCలు కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, ఈ ఎల్టీవీని 80% నుంచి 90% వరకు ఆఫర్ చేస్తున్నారు.

ఆర్బీఐ కోవిడ్ టైం లో అంటే ఆగస్టు 2020 లో అన్ని బ్యాంక్స్ కి ఈ రూల్ ని జారీ చేసింది. ఎల్టీవీ ని 90% కి పెంచమని చెప్పింది. ఎందుకంటే కోవిడ్ టైం లో చాలా మందికి డబ్బుల అవసరం ఏర్పడింది. బంగారాన్ని తాకట్టు పెట్టుకొని లోన్ తీసుకునేవారికి ఎల్‌టీవీ 90% కి పెంచమని చెప్పింది. అయితే కొన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా ఎల్టీవీ రేషియో ని 90% కి పెంచాయి.

అప్పటి నుంచి వాళ్ళు కూడా 90% ఆఫ్ వాల్యూ ఇవ్వడం స్టార్ట్ చేశారు. అయితే ఆర్బీఐ తాజాగా అన్ని బ్యాంకులకి ఆదేశాలు జారీ చేసింది. ఎల్టివీ రేషియోని 90% నుండి 75% కి తగ్గించమని చెప్పింది. దీంతో ఇప్పుడు మీకు ఒక లక్ష విలువైన బంగారంపై 75 శాతం మాత్రమే లోన్ లభిస్తుంది




## తిరిగి 25,000 మార్కు దాటిన నిఫ్టీ

దేశీయ ఈక్విటీ మార్కెట్లు అధిక లాభాలను సాధించాయి. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ కారణాలతో సూచీలు సోమవారం ట్రేడింగ్ రోజంతా సానుకూలంగా ర్యాలీ చేశాయి. ప్రధానంగా యూరోపియన్ యూనియన్‌పై అదనపు సుంకాల అమలు మరింత ఆలస్యం కావొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలివ్వడంతో పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలపడింది. ఇదే సమయంలో అమెరికా కరెన్సీ డాలర్ బలహీనపడటం, దేశీయంగా రుతుపవనాలు తొందరగా మొదలవడం, బాండ్ల రాబడిపై సానుకూల సంకేతాలు, ఆసియా మార్కెట్లు రాణించడంతో మన మార్కెట్లకు కలిసొచ్చింది. ఈ క్రమంలోనే నిఫ్టీ తిరిగి 25,000 మార్కును అధిగమించింది. వీటికి తోడు గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి సంబంధించి జీడీపీ డేటాపై అంచనాలు పెరగడం, కంపెనీల త్రైమాసిక ఫలితాల తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం మెరుగు పడటం, ఐటీ, మెటల్, ఆటో రంగాల షేర్లలో కొనుగోళ్ల జోరు మార్కెట్లలో ఉత్సాహాన్నిచ్చాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 455.37 పాయింట్లు ఎగసి 82,176 వద్ద, నిఫ్టీ 148 పాయింట్లు లాభపడి 25,001 వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఇండెక్స్‌లో ఎంఅండ్ఎం, నెస్లె ఇండియా, హెచ్‌సీఎల్ టెక్, టాటా మోటార్స్, ఐటీసీ, హిందూస్తాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టీ షేర్లు అధిక లాభాలను సాధించాయి. ఎటర్నల్ (జొమాటో) అత్యధికంగా 4.51 శాతం కుదేలవగా, అల్ట్రా సిమెంట్, పవర్‌గ్రిడ్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ స్టాక్స్ నష్టాలను నమోదు చేశాయి. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 85.11 వద్ద ఉంది.




## సంక్రాంతి బరిలో నవీన్ పొలిశెట్టి.. రిలీజ్ డేట్ ఫిక్స్

యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం అనగనగా ఒక రోజు. ఈ సినిమాకు మారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా గుంటూరు కారం భామ మీనాక్షి చౌదరి కనిపించనుంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రానికి సంబంధించిన బిగ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. ఈ సంక్రాంతికి దద్దరిల్లే నవ్వులని ఆనందాన్ని తీసుకొస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఏడాది జనవరి 14న ఈ మూవీ థియేటర్లలో సందడి చేయనుంది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీ తర్వాత నవీన్ పోలిశెట్టి నటిస్తోన్న చిత్రం ఇదే కావడం విశేషం. ఇప్పటికే విడుదలైన ప్రీ వెడ్డింగ్ టీజర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. కాగా.. ఈ సినిమాకి మిక్కీ జే మేయర్ సంగీతమందిస్తున్నారు.




## 'డకాయిట్' ఫైర్ గ్లింప్స్ విడుదల

అడివి శేష్ కొత్త సినిమా ' డకాయిట్' నుంచి ఫైర్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. షానీల్ డియో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. అడివి శేష్ నటించిన 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామేన్‌గా చేసిన షానీల్ డియో ఈ మూవీతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఇందులో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తుంది. ఇద్దరు మాజీ ప్రేమికుల కథే 'డకాయిట్'. వారు తమ జీవితాలను మార్చడానికి వరుస దోపిడీలకు ప్రణాళిక రచిస్తారు. ఆ తర్వాత ఏం జరిగింది..? అన్నది ఆసక్తిగా ఉంటుంది.

## ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ ఆ ముఖ్యమైన ప్రయాణంలో భాగమయ్యా.. అదితి రావ్ హైదరి ఇంట్రెస్టింగ్ పోస్ట్

యంగ్ బ్యూటీ అదితిరావు హైదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు 'ప్రజాపతి' చిత్రంతో మలయాళ ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఇక మొదటి సినిమానే మమ్ముట్టితో నటించడంతో ఫుల్ క్రేజ్ వచ్చింది. హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో చిత్రాల్లో నటించిన ఆమె తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఇక తెలుగులో 'అంతరిక్షం' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2021లో మహాసముద్రంలో సిద్ధార్థ్ సరసన నటించి ప్రేమలో పడింది. అయితే వీరిద్దరు కొంతకాలం సీక్రెట్‌గా ప్రేమించుకున్నారు. సడెన్‌లో ఓ ఆలయంలో పెళ్లి కూడా చేసుకున్నారు. ఆ తర్వాత అఫీషియల్‌గా అనౌన్స్ చేసి అందరినీ షాక్‌కు గురిచేశారు.
ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న అదివి రావు సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది.
తాజాగా, ఈ భామ కొన్ని బ్యూటిఫుల్ ఫొటోలు షేర్ చేస్తూ ఆసక్తికర క్యాప్షన్ పెట్టింది. "ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ నేను కేన్స్‌కు వెళ్ళాను. ఈ సంవత్సరం కేన్స్‌కు నా చిన్న ప్రయాణం రోలర్ కోస్టర్ లాంటిది. అప్పై నేను గడిపిన ఒక రోజు తుఫానుతో కూడిన వర్షంలా మారింది. సూర్యుడి నుండి ఒక చూపు కూడా లేదు.. చాలా ఆందోళన చెందిన ముఖాలు ఉన్నాయి! కాబట్టి నేను వర్షపు రోజున నా సూర్యరశ్మిని కనుగొనడానికి బయలుదేరాను. జుట్టు కట్టుకుని, నా చెప్పులు విసిరివేసి, ఇసుకలో వృత్తాలు చేయడానికి బీచ్‌కి నడిచాను. సూర్యుడిని పిలిచాను, ఆయన కట్టుబడి ఉన్నాడు... సరైన సమయానికి... అది జరిగింది. రోజు చివరిలో మీ పాదాలు మురికిగా ఉండాలి. మీ జుట్టు గజిబిజిగా ఉండాలి.. మీ కళ్ళు మెరుస్తూ ఉండాలి" అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇక అది చూసిన నెటిజన్లు నీతో వెదర్ కూడా ట్విన్నింగ్ చేసింది చాలా బాగున్నావ్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.






## బుక్ చదువుతూ బేబీ బంప్‌తో దర్శనమిచ్చిన మెగా కోడలు.. వావ్ సో క్యూట్ అంటూ నెటిజన్ల కామెంట్స్ (వీడియో)

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి పలు చిత్రాల్లో నటించి ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది. ఇక వరుస సినిమాలతో దూసుకుపోతున్న ఆమె మెగా హీరోను వరుణ్ తేజ్‌ను ప్రేమించింది. ఇక కొద్దికాలంపాటు సీక్రెట్‌గా లవ్ చేసుకున్న వీరిద్దరు ఇటలీలో 2023లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఇక పెళ్లి తర్వాత పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయిన ఆమె 'మిస్ ఫర్‌ఫెక్ట్' సిరీస్ చేసింది. ఈక్రమంలోనే.. లావణ్య సినిమాలకు దూరం కానుందని వార్తలు రావడంతో 'సతీ లీలావతి' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నట్లు ప్రకటించింది.

ఇక ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ మొదలైన కొన్ని రోజులకే ఆమె ప్రెగ్నెంట్ అయినట్లు ప్రకటించింది. ఇక ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ తన బిడ్డ కోసం పలు జాగ్రత్తలు తీసుకుంటూ అనుభూతిని ఆస్వాదిస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, లావణ్య త్రిపాఠి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. బ్లాక్ కలర్ థీమ్‌తో డ్రెస్, వాచ్ అన్ని అదే రంగు ధరించిన ఆమె బేబీ బంప్‌తో కనిపించింది. ఇక ఇందులో ఇంటి బయట ఉన్న గార్డెన్‌లో పడుకుని ఓ బుక్ చదువుతూ కనిపించింది. ఇందులో బేబీ బంప్‌ను కలర్ చేసుకున్నప్పటికీ కనిపిస్తోంది. ఇక అది చూసిన నెటిజన్లు వావ్ చాలా బాగున్నారు.. మీ బేబి బంప్‌ను చూస్తూ ఉండిపోయాం అని హార్ట్ సింబల్స్ షేర్ చేస్తున్నారు. ఇక మరికొందరు మాత్రం భగవద్గీత చదివితే పుట్టబోయే బిడ్డకు బాగుంటుందని అంటున్నారు.

## అగ్నివీర్ జిందాబాద్.. ఆర్థిక వ్యవస్థ శభాష్: అమితాబ్ ప్రశంసలు



ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి చేరడంపై అమితాబ్ ప్రశంసించారు. ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడాన్ని ప్రశంసించారు బాలీవుడ్ అగ్ర కథనాయకుడు అమితాబ్ బచ్చన్ . గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో సైలెంట్‌గా ఉన్న ఆయన నేడు వరుస పోస్ట్‌లు పెట్టారు. భారత్‌ను ప్రశంసించడంతో పాటు అగ్నివీర్‌లను పొగిడారు.

"ఇప్పుడు భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అమెరికా (30.51 లక్షల కోట్ల డాలర్లు), చైనా (19.23 లక్షల కోట్ల డాలర్లు), జర్మనీ (4.74 లక్షల కోట్ల డాలర్లు)ల తర్వాత భారత్ (4.19 లక్షల కోట్ల డాలర్లు) నిలిచింది. మరో మూడు సంవత్సరాల్లో మన దేశం మూడో స్థానాన్ని కైవసం చేసుకుంటుంది" అని పేర్కొన్నారు. మరో పోస్ట్‌లో అగ్నివీర్‌ల ఫొటో షేర్ చేస్తూ.. 'అగ్నివీర్ జిందాబాద్, భారత్ మాతాకు జై, జైహింద్' అని రాసుకొచ్చారు.

ఇక పహల్గాం ఉగ్రదాడి జరిగిన 20 రోజుల తర్వాత అమితాబ్ బచ్చన్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. "చేతిలో చితాభస్మం ఉంది.. ప్రపంచం సిందూరం కోరుతోందని" అని తన తండ్రి రాసిన కవితలో ఓ లైన్‌ను పోస్ట్ చేశారు. 'భారత సైన్యమా.. నువ్వు ఎప్పటికీ వెనకడుగు వేయవు. నీ ప్రయాణం ఎప్పటికీ ఆగదు' అంటూ సైనిక దళాలపై ప్రశంసలు కురిపించారు. ఆ దాడి తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు.

## విచిత్రమైన థ్రిల్లర్.. ట్రైలర్ రిలీజ్



స్వతహాగా మ్యూజిక్ డైరెక్టర్ అయినప్పటికీ గత కొన్నేళ్లుగా హీరోగా వరస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు ప్రేక్షకులకైతే 'బిచ్చగాడు' హీరోగా మాత్రమే తెలుసు. ఇప్పుడు మరో క్రేజీ కాన్సెప్ట్ మూవీతో జనాల్ని పలకరించబోతు-న్నాడు. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు.
ప్రస్తుతానికి తమిళ వెర్షన్ ట్రైలర్ మాత్రమే విడుదల చేశారు. త్వరలో తెలుగు డబ్బింగ్ రిలీజ్ కూడా క్లారిటీ ఇస్తారేమో. సాధారణంగా మనం మర్డర్ మిస్టరీ థ్రిల్లర్స్ చూస్తుంటాం కదా. ఇది ఆ కోవలోకే వస్తుంది. స్విమ్మర్ గా గుర్తింపు తెచ్చుకున్న ఓ కుర్రాడు.. అమ్మాయి-లకు ఓ రకమైన డ్రగ్ ఇచ్చి చంపుతుంటాడు. దీని వల్ల శరీరమంతా నల్లగా మారి చనిపో-తుంటారు.
హీరో అయిన పోలీస్ కూడా దీని బారిన సగం పడతాడు. అంటే సగం శరీరం నల్లగా మారి ఉంటుంది. సదరు పోలీసు.. దొంగని ఎలా పట్టుకున్నాడు? అసలు అతడు హత్యలు ఎందుకు చేస్తున్నాడనే కారణాన్ని కనిపెట్టాడా లేదా? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ మాత్రం మంచి క్రేజీగా ఉంది. మరి ఈ మూవీ థియేటర్లలో సక్సెస్ అవుతుందా? ఓటీటీలోకి వచ్చిన తర్వాత గుర్తింపు తెచ్చుకుంటుందా? అనేది చూడాలి? జూన్ 27న ఈ మూవీ థి-యేటర్లలో రిలీజ్ కానుంది. ఇందులో విలన్‌గా చేసిన అజయ్ దిశాన్.. విజయ్ ఆంటోనికి సొంత మేనల్లుడే కావడం విశేషం.



# రూ.20 కోట్లు ఇస్తే రెట్టింపు కష్టపడాలని కాదు: రహానె కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్‌లో ఆటగాడి ప్రదర్శనపై ధర ఎలాంటి ప్రభావం చూపదని కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానె అన్నాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌లో ఖరీదైన ఆటగాడు, వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్ ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శనతో విఫలమయ్యాడు. దీంతో అతడిపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఆ జట్టు సారథి అజింక్య రహానె స్పందించాడు. ఐపీఎల్‌లో ఆటగాడి ప్రదర్శనపై ధర ఎలాంటి ప్రభావం చూపదంటూ అయ్యర్‌కు మద్దతుగా నిలిచాడు. రూ.20కోట్లకు పైగా ఇచ్చినంత మాత్రాన.. అతడు రెట్టింపు కష్టపడాలని కాదన్నాడు. "రూ.20 కోట్లు అంతకంటే ఎక్కువ అందుకుంటున్నామని ఎవరూ రెట్టింపు కష్టపడి పనిచేయరు. అలాగే.. రూ.కోటి, రూ.2కోట్లు, రూ.3కోట్లు మాత్రమే తీసుకుంటున్నామని ఎవరూ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకోరు. మైదానంలోకి వచ్చిన తర్వాత ఆటగాళ్ల ప్రదర్శనలో ఎలాంటి తేడా ఉండదు. అదే ఇక్కడ చాలా ముఖ్యం. ఒక ఆటగాడిపై మన నియంత్రణలో ఉన్న అంశాలపై మాత్రమే దృష్టిపెడతాం. వెంకటేశ్ అయ్యర్ కూడా అలాగే ఫోకస్ చేశాడు. అతడి ప్రవర్తన అద్భుతం. పేలవ ప్రదర్శన అనేది ఏ ఆటగాడికైనా ఎప్పుడో ఒక సందర్భంలో ఎదురయ్యేదే. అంతేగానీ.. ప్రైస్ ట్యాగ్ దీనికి కారణం కాదు. ప్రైస్ ట్యాగ్ గురించి అతడు ఆలోచిస్తాడని నేను అనుకోను" అని రహానె తెలిపాడు. గతేడాది ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన కోల్‌కతా .. ఈ సీజన్‌లో ఆకట్టుకోలేకపోయింది. మెగా వేలంలో రూ.23.75 కోట్లు వెచ్చించి మరీ ఈ జట్టు సొంతం చేసుకున్న వెంకటేశ్ అయ్యర్.. తన స్థాయి ప్రదర్శన చేయలేకపోయాడు. కేవలం 20.28 సగటుతో కేవలం 142 పరుగులు మాత్రమే చేశాడు. ఇక, గతేడాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రింకూ సింగ్, రసేల్, రమన్‌దీప్ కూడా ఈ సారి రాణించలేకపోయారు. దీనిపై కూడా రహానె స్పందించాడు. "ఛాంపియన్‌షిప్‌ను గెలవడం, దాన్ని నిలబెట్టుకోవడం అనేది అంత తేలికైన విషయం కాదు. జట్టుతో మేం ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించాం. కానీ కొన్ని సార్లు వైఫల్యాలు తప్పలేదు. వచ్చే సీజన్‌కు బలంగా తిరిగొస్తాం" అని రహానె ఆశాభావం వ్యక్తం చేశాడు.



# కెప్టెన్‌గా నీ ప్రవర్తనే ఇప్పుడు చాలా ముఖ్యం: గిల్‌కు గావస్కర్ సూచన





**కెప్టెన్‌గా గిల్‌పై ఇప్పుడు బాధ్యత పెరిగిందని గావస్కర్ అన్నాడు. ఈ సమయంలో అతడి ప్రవర్తనే చాలా కీలకమని అభిప్రాయపడ్డాడు.**

టెస్టు ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ . అతడి నాయకత్వంలో ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించింది. దీనిపై టీమ్ఇండియా మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ స్పందిస్తూ.. కొత్త సారథికి కీలక సూచన చేశాడు. ఇప్పుడు గిల్ ప్రవర్తనే చాలా కీలకమన్నాడు.

''భారత కెప్టెన్‌గా ఎన్నికైన ఆటగాడిపై సహజంగానే ఒత్తిడి పెరుగుతుంది. జట్టులో సభ్యుడిగా కొనసాగటానికి, కెప్టెన్‌గా వ్యవహరించడానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఎందుకంటే.. జట్టులో సభ్యుడిగా ఉన్నప్పుడు నీకు సన్నిహితంగా ఉండే తోటి ఆటగాళ్లతో ముచ్చటిస్తూనే ఉంటావు. కానీ, సారథిగా బాధ్యతలు అందుకున్న తర్వాత.. మిగిలిన వారిని గౌరవించేలా నీ ప్రవర్తన ఉండాలి. కెప్టెన్‌కు ఎప్పుడైనా తన ఆటతీరు కంటే ప్రవర్తనే చాలా ముఖ్యం'' అని గావస్కర్ సూచించాడు.

కెప్టెన్సీపై గిల్ స్పందిస్తూ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్‌పై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. ''రోహిత్, విరాట్, అశ్విన్ విదేశాల్లో ఎలా ఆడాలి.. సిరీస్‌లు ఎలా గెలవాలో చూపించారు. వీరి స్ఫూర్తితోనే ముందుకు సాగుతా'' అని అన్నాడు.

జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది. దీనికి గిల్ సారథిగా ఎంపిక కాగా.. మరో యువ ఆటగాడు రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. మొత్తం 18 మందితో శనివారం బీసీసీఐ టెస్టు జట్టును ప్రకటించారు. ఐపీఎల్‌లో అదరగొడుతున్న సాయి సుదర్శన్ సహా కొందరు యువ ఆటగాళ్లు ఇంగ్లాండ్ సిరీస్‌కు జట్టులో చోటు దక్కించుకున్నారు.







# క్వాలిఫయర్1లో పంజాబ్.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబయి

ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో గెలిచింది.


జైపూర్: ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ లీగ్ దశను విజయంతో ముగించి అగ్రస్థానానికి దూసుకెళ్లింది. దీంతో ఆ జట్టు క్వాలిఫయర్-1లో ఆడేందుకు అర్హత సాధించింది. ముంబయి ఇండియన్స్ తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని పంజాబ్ 18.3 ఓవర్లలోనే 3 వికెట్లే కోల్పోయి ఛేదించింది. ప్రియాంశ్ ఆర్య (62; 35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), జోష్ ఇంగ్లిస్ (73; 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ శతకాలు బాది జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. శ్రేయస్ అయ్యర్ (26*), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (13) పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, జస్‌ప్రీత్ బుమ్రా ఒక వికెట్ పడగొట్టారు.

ఇక, ఈ మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (57; 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) ఒక్కడే భారీ స్కోరు చేశాడు. ఓపెనర్లు రికెల్‌టన్ (27), రోహిత్ శర్మ (24) ఫర్వాలేదనిపించారు. హార్దిక్ పాండ్య (26), నమన్ ధీర్ (20), విల్ జాక్స్ (17) పరుగులు చేశారు. తిలక్ వర్మ (1) నిరాశపర్చాడు. పంజాబ్ బౌలర్లలో మార్కో యాన్సెన్ 2, అర్ష్‌దీప్ సింగ్ 2, విజయ్‌కుమార్ వైశాఖ్ 2, హర్‌ప్రీత్ బ్రార్ ఒక వికెట్ పడగొట్టారు.పంజాబ్‌పై ఓటమితో నాలుగో స్థానానికి పరిమితమైన ముంబయి.. గుజరాత్ టైటాన్స్ లేదా ఆర్సీబీతో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. రేపు (మంగళవారం) లఖ్‌నవూతో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ గెలిస్తే 19 పాయింట్లతో టాప్-2లో నిలుస్తుంది. అప్పుడు గుజరాత్, ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉంటుంది.





# మ్యాచ్‌ల్లో 664 పరుగులిచ్చి.. ప్లేఆఫ్స్‌కు ముందు గుజరాత్‌కు కఠిన సవాల్



గుజరాత్ ఈ సీజన్ లీగ్ దశలో ఆడిన చివరి మూడు మ్యాచ్‌ల్లో ఏకంగా 664 పరుగులు ఇచ్చింది. ప్లేఆఫ్‌కు ముందు ఇది ఇబ్బందికర పరిణామమే..!

ఈ ఐపీఎల్ సీజన్‌లో ప్రస్తుతం టేబుల్ టాపర్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్ .. ఇప్పుడు టాప్-2లో నిలిచే అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. ముఖ్యంగా కీలక సమయంలో బౌలర్ల ప్రదర్శన ఆ జట్టుకు కఠిన సవాల్‌గా మారుతోంది. గత మూడు మ్యాచ్‌ల్లో గుజరాత్ ధారాళంగా పరుగులు సమర్పించుకుంది. ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు టామ్ మూడీ కూడా ఇదే అభిప్రాయాన్ని చెబుతూ జట్టు ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశాడు.

"అత్యంత క్లిష్ట సమయంలో ఆ జట్టులోని కొంతమంది బౌలర్లు ఫామ్‌ను కోల్పోవడం ఆందోళనకరం. ఫైనల్స్ రేసులో ఉన్నప్పుడు.. బౌలింగ్ దళంపై అంచనాలు ఎక్కువగా ఉంటాయి. జట్టు వారిపై కచ్చితంగా నమ్మకం పెట్టుకుంటుంది. గుజరాత్ ఆడిన ఇటీవలి మ్యాచ్‌లను చూసినట్లయితే కేవలం ఒకే ఒక్క బౌలర్ అద్భుతంగా రాణిస్తున్నాడు. మిగతా వాళ్లు ఫామ్‌ను అందుకోవడానికి ఇబ్బందిపడుతున్నారు. దీంతో సాయి కిశోర్ లాంటివారిపై సహజంగానే ఒత్తిడి పెరుగుతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే శుభ్‌మన్ గిల్ జట్టు.. ఎడమచేతి వాటం స్పిన్నర్ అయిన సాయి కిశోర్‌తో బౌలింగ్ ఎటాక్ మొదలుపెట్టాలి" అని మూడీ అభిప్రాయపడ్డాడు.

లీగ్ దశలో గుజరాత్ ఆడిన చివరి మూడు మ్యాచ్‌ల్లో ఆ జట్టు బౌలర్లు కేవలం 10 వికెట్లు మాత్రమే పడగొట్టి మొత్తంగా 664 పరుగులు ఇచ్చారు. టైటాన్స్‌పై ఆదివారం చెన్నై జట్టు 230/5 పరుగులు చేయగా.. అంతకుముందు లఖ్‌నవూ 235/2, దిల్లీ 199/3 స్కోర్ చేశాయి. ఇందులో దిల్లీపై గుజరాత్ నెగ్గినప్పటికీ.. ఆ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇక, ఈ సీజన్ మొత్తంలో గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ 23 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో రెండో స్థానంలో ఉన్నాడు. ఆరంభంలో సిరాజ్ మెరిసినప్పటికీ.. ఆ తర్వాత పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు.

# పాకిస్తాన్ సూపర్ లీగ్ విజేత లాహోర్ ఖలందర్స్




పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025 ఎడిషన్ విజేతగా లాహోర్ ఖలందర్స్ అవతరించింది. నిన్న (మే 25) జరిగిన ఫైనల్లో ఆ జట్టు క్వెట్టా గ్లాడియేటర్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గత నాలుగు సీజన్లలో ఖలందర్స్‌కు ఇది మూడో టైటిల్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేయగా.. ఖలందర్స్ మరో బంతి మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. సికందర్ రజా సుడిగాలి ఇన్నింగ్స్ (7 బంతుల్లో 22 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆడి ఖలందర్స్‌ను గెలిపించాడు. 19వ ఓవర్ చివరి రెండు బంతులకు 8 పరుగులు అవసరం కాగా.. రజా వరుసగా సిక్సర్, బౌండరీ కొట్టాడు. అంతకుముందు కుసాల్ పెరీరా మెరుపు ఇన్నింగ్స్ (31 బంతుల్లో 62 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆడి ఖలందర్స్‌ను గెలుపుకు దగ్గర చేశాడు. ఖలందర్స్ ఇన్నింగ్స్‌లో ఫకర్ జమాన్ 11, ముహమ్మద్ నయీమ్ 46, అబ్దుల్లా షఫీక్ 41, భానుక రాజపక్స 14 పరుగులు చేశారు. గ్లాడియేటర్స్ ఇన్నింగ్స్‌లో హసన్ నవాజ్ (76) మెరుపు అర్ధ సెంచరీతో చెలరేగగా.. సౌద్ షకీల్ 4, ఫిన్ అలెన్ 12, రిలీ రొస్సో 22, అవిష్క ఫెర్నాండో 29, దినేశ్ చండీమల్ 22, ఫహీమ్ అష్రాఫ్ 28 పరుగులు చేశారు. ఖలందర్స్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది 3, సల్మాన్ మిర్జా, హారీస్ రౌఫ్ తలో 2, సికందర్ రజా, రిషద్ హొసేన్ తలో వికెట్ పడగొట్టారు. ఆఖరి నిమిషంలో బరిలోకి దిగి ఖలందర్స్‌ను గెలిపించిన సికందర్ రజా ముందు రోజు ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వేకు ప్రాతినిథ్యం వహించిన సికందర్ రజా.. ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి పది నిమిషాల ముందు ఖలందర్స్‌కు అందుబాటులోకి వచ్చాడు. తొలుత బౌలింగ్‌లో ఓ వికెట్ తీసిన రజా.. ఆతర్వాత బ్యాటింగ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయి ఖలందర్స్‌కు టైటిల్‌ను అందించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రజా 24 ఓవర్లు బౌలింగ్ చేసి రెండు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేశాడు. ఇందులో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన (7) అతను.. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ సెంచరీతో (60) రాణించాడు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే ఇన్నింగ్స్ 45 పరుగుల తేడాతో పరాజయంపాలైంది.